Regd. No. H/NL 46

విడిప్రతి 50 పైసలు

శుక్రవారం 18–11–1977

ఫోన్ : 1896
విచ్చేయండి!
వివాహాది శుభకార్యములకు
వలయు
ప్రెజెంటేషన్ ఆర్టికల్సు
లభించును.
జరీనా ఫ్యాన్సీస్
18, వెంగళరావు బిల్డింగ్స్
ట్రంకురోడ్డు - నెల్లూరు

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 49 సంపాదకుడు : నెల్లూరి శ్రీరామమూర్తి సంచిక 45

త్వరపడండి
టెలివిజన్ ధరలలో
ఊహించని గొప్ప తగ్గింపు రేట్లు
OLD RATE Rs. 4,300
NEW RATE Rs. 3,600
(టెలివిజన్ మరియు వానికి కావలసిన పరికరములతో సహా)
ఎ. బి. టెలివిజన్
ఎ-9, అరవిందోనగర్, ఫోన్ 55
జిల్లాకోర్టు ఎదుట - నెల్లూరు.

# చెన్నారెడ్డి ప్రాంతీయపార్టీ పెడతాడా?

# అసమ్మతి మంత్రులు అడకత్తెరలో పడ్డారా?

మా ప్రత్యేక రాజకీయ విలేఖరి

భుజాలపై పెద్ద చేతికర్రను అడ్డం వేసుకొని అట్లాగే ఇంట్లో దూరబోవా లనుకొన్న ఒక వెర్రివెంగళాయి గుమ్మం కంటే కర్ర పొడవు కావడంచేత లోనికి వెళ్లలేకపోయాడట. కాని వెనకాలేవస్తున్న పొడుగాటి బొమ్మల బుర్రె లోనికి ఎట్లా పోతుందోనని ఆసక్తితో గమనిస్తూ అరుగుమీద దరికొచ్చాడట. కొందరం అడ్డంగా తల తిప్పి ఒక బొమ్మను లోనికి పోనిచ్చి తర్వాత రెండోబొమ్మను తీసు కొని గడపదాటింది ఆ బుర్రె. సమస్యకు పరిష్కారమార్గం దొరికిన శాస్త్రజ్ఞుడు 'యురేకా' అని పారిపోక పెట్టినట్టు, ఆ వెంగళాయి చేతికర్రను రెండుముక్కలుచేసి బొమ్మలు క్రింద పెట్టు కొని బుర్రెలాగే గడప దాటాడట.

కొందరు నాయకులు తమ అస్తిత్వానికి కాంగ్రెసును రెండుగా చీలిస్తేగాని కాంగ్రెసు సంక్షోభం పరిష్కారం కాదని భావిస్తున్నట్లు కనపడుతూంది. ఒకవర్గం ఇందిరాగాంధి పేరుతో వ్యవహరిస్తున్నారు.

ఇంతవరకూ ఆమె కాంగ్రెసు సమైక్యతనే వాదిస్తున్నట్లు ప్రకటిస్తున్నది. రాజకీయాలలో ఆమెది అందెవేసినచెయ్యి. ఎత్తుగడలలో ఆమె నేర్పరితనం సంజీవరెడ్డి అధ్యక్షుని ఎన్నికలో పదేళ్ళ క్రిందట అందరికి తెలిసింది. ఇటు బ్రహ్మానందరెడ్డి, చవాన్‌లు కూడా తమపరిధిలో రాజకీయపు ఎత్తులు వేయడానికి తీసిపోవడంలేదు. అందుచేత కాంగ్రెసులో మరోసారి చీలిక తప్పని పరిస్థితికి వచ్చినా మాలు దారి తీస్తాయా? చీలిక నిశ్చయమైతే నిలువుగానా? అడ్డంగానా? లేక చిన్నాభిన్నమా? ఎవరూ జోశ్యం చెప్పే పరిస్థితిలో లేరు.

అన్నిరాష్ట్రాలలోని కాంగ్రెసు వాదులు, నాయకులలోనూ యీ ప్రశ్నలు ఉదయిస్తూనేవున్నాయి. ముఖ్యంగా ఫిబ్రవరిలో ఎన్నికలు జరగవల్సిన రాష్ట్రాలలో నాయకులను యీ ప్రశ్నలు వేధిస్తున్నట్లు స్పష్టం. కర్నాటక ముఖ్యమంత్రి అర్సు ఇంతవరకు ఎంతోబింకంగా సాగినా ఇప్పుడిప్పుడే మెత్తబడుతున్నాడు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి అధిష్ఠానవర్గాన్ని సమస్యాపరిష్కారానికి గడువుపెడుతూ, అప్పటికి తేలకపోతే మహారాష్ట్ర కాంగ్రెసు స్వాతంత్ర్యం ప్రకటిస్తుందని హెచ్చరించారు.

ఇట్లా విపరీతధోరణులకు పోకుండా మధ్యేమార్గం అనుసరిస్తున్నది ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, పి.సి.సి అధ్యక్షుడు వారు కాంగ్రెసు సంస్థలో సమైక్యత, ఇందిరాగాంధి నాయకత్వం సమతూకంలో కావాలంటారు. ఇది పైనవున్న వారికి, ఇరుగుపొరుగు వారికీకూడా ఇష్టంగాలేదు. సరేసరి రాష్ట్రంలో గల కొందరికికూడా ఆమోదయోగ్యంగాలేదు. కారణం కొందరికి వెంగళరావు వ్యతిరేకత, ఇంకొందరికి బ్రహ్మానందరెడ్డి వ్యతిరేకత.

అయినా జాతీయస్థాయిలో కాంగ్రెసును చీలకుండావుంచే ప్రయత్నాలు జరుగుతున్నాయి. కొద్దిరోజులలోనే వీటి ఫలితం కూడా తెలుస్తుంది. ఈసారి చీలికతప్పనిసరి అయితే రెండోసారి కర్నాటక రాష్ట్రానికే యీ ఘనత దక్కుతుంది. ఇందిరకు వ్యతిరేకంగావుండి ఆనాడు నిజలింగప్ప చీలికకుకారణం అయితే, ఇప్పుడు ఇందిరాగాంధి పక్షాన్నే వున్న అర్సు కారణం అవుతున్నాడు. రక్తిచినను తతంగం సూత్రధారి అర్సేకదా! ప్రధానిగా వున్న ఇందిర ఆనాడు కాంగ్రెసుకు ప్రాణంపోయ గలిగింది. మరి ఈనాడు ఆమె పక్షాన్ని బలిష్టం చేయగలదా అనే ప్రశ్నకు కాలమే సమాధానం చెప్పాలి.

కాంగ్రెసునుండి తప్పుకొనే పక్షంలో డాక్టరు చెన్నారెడ్డి ఆంధ్రప్రదేశ్‌లోనూ, అర్సు కర్నాటకలోనూ అన్నా డి.ఎం.కె. డి.ఎం.కె. మాదిరి ప్రాంతీయపార్టీని ఏర్పాటు చేయాలనుకుంటున్నారు. డాక్టరు చెన్నారెడ్డి సహచరులు కొందరు జనతా పార్టీలో చేరేబదులు ప్రాంతీయపార్టీ పెట్టడాన్నే బలపరచారట. చెన్నారెడ్డి చెప్పిన విషయమే ఇది. అర్సుకు యిటువంటి ఆలోచన ఉన్నదని ఇందిరాగాంధి కర్నాటక పర్యటనలో అన్నారు.

ఢిల్లి వెళుతూ కర్నాటక ముఖ్యమంత్రి అర్సు మన రాజధానిలో కొంతసేపు ఆగి స్థానిక ప్రముఖులు చెన్నారెడ్డి వర్గీయులతో చర్చలు జరిపారు. మార్గాదివారిలో ఇటు, ఇటూ వున్నవారు — మంత్రులతో సహా ఉన్నారు. అసమ్మతి మంత్రులు కొంతలో వెంకయ్య పడ్డట్టుంది. ఎందుకంటే కాంగ్రెసులో—రాష్ట్ర కాంగ్రెసులో—ప్రజాస్వామిక విధానం లోపించిందనేదా

—పేజీ 6 [illegible]

నెల్లూరు జిల్లా

## జనతా పార్టీ

16/567, గాంధీనగర్ - నెల్లూరు.

సభ్యులకు, సానుభూతిపరులకు

——ఆహ్వానము——


తే 21—11—77 ది సోమవారం ఉదయం 9 గంటలకు
నెల్లూరు జిల్లా జనతా పార్టీ నూతన కార్యాలయం
16/567, గాంధీ నగర్, నెల్లూరు-1 (ఎల్. ఐ. సి. ఆఫీసు
ఎదురువీధిలో) ప్రారంభోత్సవం

శ్రీ బెజవాడ పాపిరెడ్డి ఎం. పి. గారిచే
జరుపబడును

లోకనాయక్ శ్రీ జయప్రకాష్ చిత్రపటాన్ని
శ్రీ జి. సి. కొండయ్య
ఆవిష్కరింతురు.

సదరు కార్యక్రమాలలో తామెల్లరు పాల్గొన ప్రార్థన.

ఎం. నానాదాస్ ఎం. ఎల్. ఎ. కార్యదర్శి.
సోమిరెడ్డి రాజగోపాలరెడ్డి అధ్యక్షుడు.
జిల్లా జనతా పార్టీ.



బంధుమిత్ర ప్రేమాస్పదుడు,
సజ్జన సౌజన్యమూర్తి,
మా మార్గదర్శి, శ్రేయోభిలాషి.

## శ్రీ కోడూరు అయ్యపరెడ్డిగారు

భౌతికముగా మనుపీడి వర్షత్రయములయ్యె
వారి పవిత్ర ఆత్మశాంతికై తే 22–11–77 ది

## తృతీయ వర్థంతి

సందర్భముగా
మా శ్రద్ధాంజలి సమర్పించుచున్నాము.

బంధుమిత్రులు.
చిన్నచెరుకూరు

